www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 22 మార్చి 2023
5
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ



సత్యదేవా నర్సరీలో ఉగాది శోభ



ప్రజాశక్తి-కడియం

కడియం సత్యదేవా నర్సరీ ఉగాది శోభ సంతరించుకుంది. మావిచి గురుపై వాలిన కోవెలతో తీర్చి దిద్దిన పచ్చని మొక్కలతో ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. పర్యవేక్షణలో తమదైన శైలిలో మొక్కల ఆకతితో శుభాకాంక్షలు తెలిపే సత్యదేవా నర్సరీ యాజమాన్యం శోభకృత్ సంవత్సరానికి కూడా నాంది పలుకుతూ చక్కని ఆకతిని తీర్చిదిద్దారు. పూలతో ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ కూర్పు చేశారు. సందర్శకుల కోసం ఈ ఏర్పాట్లు చేసినట్లు నర్సరీ యాజమాన్యం పుల్లా చంటియ్య, ఆయన తనయులు పెద సత్యన్నారాయణ తెలిపారు.

మడ అడవుల సంరక్షణ అందరి బాధ్యత

జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్లా

ప్రజాశక్తి-అమలాపురం

మడ అడవుల సంరక్షణ, అభివృద్ధి అందరి బాధ్యతని కలెక్టర్ హిమాన్ను శుక్లా అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలో మడ అడవుల సంరక్షణ, అభివృద్ధి కొరకు, ఇతర జీవ వైవిధ్య సంబంధిత కార్యక్రమాలు చేపట్టేందుకు రవ్వా జాయింట్ వెంచర్ తరుపున వేదాంత లిమిటెడ్ - కెయిర్న్ ఆయిల్, గ్యాస్ ప్రతినిధులు, జిల్లా అటవీశాఖాధికారి, జిల్లా కలెక్టర్ సమక్షంలో మంగళవారం ఒక అవగాహనా ఒప్పందం కుదిరింద శుక్లా తెలి పారు. నదీజలాలు సముద్రంలో కలిసేచోట చిత్తడి నేలల్లో మడ అడవులు పెరుగుతాయన్నారు. తీర ప్రాంతానికి సహజసిద్ధ రక్షణ గోడగా నిలిచి ఉంటాయని, మడ అడవులు అనేవి ఉష్ణ, సమశీతోష్ణ మండల తీరప్రాంతాల్లో ఉప్పు నీటిలో పెరిగే చెట్లు, పొదల సము దాయమన్నారు. ముఖ్యంగా ఈ చెట్లు, పొదలు ఉప్పునీటి లోనూ, సము ద్రపు నీటి లోనూ, సముద్రపునీటి కంటే ఎన్నోరెట్లు ఉప్పగా ఉండే నీటిలో కూడా పెరుగుతాయన్నారు. ఈ అడవులు ఎన్నో జీవరాశులకు



చమురు సంస్థల ప్రతినిధులతో కలెక్టర్ హిమాన్ను శుక్లా

జీవనాధారమన్నారు. ఇవి సముద్ర తీర ప్రాంతాలకు రక్షణ కవచంగా ఈ మడ అడవులు నిలుస్తున్నాయన్నారు . ఈ అడవులు వరదల నుంచి, తుఫాను నుండి ఆ ప్రాంతన్ని నేల కోతకు గురికాకుండా కాపాడతాయన్నారు. మడఅడవుల అభివద్ధి కొరకు వేదాంత లిమిటెడ్ వారిచే కార్పస్ ఫండ్ ఏర్పాటు చేశారన్నారు. ఇందులో భాగంగా ఎపి అటవీశాఖచే సముద్ర తీరప్రాంత జీవవైవిధ్య సంరక్షణ అభివృద్ధి ఫౌండేషను ఏర్పాటు చేస్తారన్నారు.. వేదాంత లిమిటెడ్- కెయిర్న్ ఆయిల్, గ్యాస్ సంస్థ సుమారు రూ.5 కోట్ల కార్పస్ ఫండ్‌ను జిల్లా కలెక్టర్, వేదాంత లిమిటెడ్ వారి ఉమ్మడి ఖాతా నందు జమచేస్తారన్నారు. ఈ కార్పస్ ఫండ్ పై వచ్చు వడ్డీతో ప్రతి సంవత్సరం అనుమతించబడిన కార్యాచరణ ప్రణాళికల అమలుకు 2024 సంవత్సరం నుంచి 2030 వ సంవత్సరం వరకు రూ.3 లక్షల మొక్కలతో మడ తోటల పెంపకం, సంరక్షణ అభివద్ధి పనులు, ఇతర జీవవైవిధ్య సంబంధిత అభివద్ధి పనులు, తీర ప్రాంతాల్లో నివసించు ప్రజల జీవనోపాధివృద్ధి కొరకు దోహదపడే పనులను ఎపి అటవీశాఖచే చేపడతారన్నారు. ఈ నిమిత్తం కాట్రేనికోన మండలం మసానితిప్ప రిజర్వ్ అటవీ ప్రాంత సమీపంలో మడఅడవులను పెంచుటకు అనువైన 200 హెక్టార్ల ప్రదేశాన్ని గుర్తించామన్నారు. మడ, తీర ప్రాంత పర్యావరణ పరిరక్షణ అభివృద్ధిలో కీలకమైన చర్య అని కలెక్టర్ అభివర్ణించారు. జీవవైవిధ్యం, పర్యావరణ వ్యవస్థ పరిరక్షణ, సముద్రపు కోత నివారణ, తుఫాన్ సమయాల్లో తీర ప్రాంత వాసులకు ఈ మడ అడవులు రక్షణ కవచంగా నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో రవ్వా జాయింట్ వెంచర్ తరుపున ఫీల్డ్ జనరల్ మేనేజర్ దినేష్ కుమార్, పర్యా వరణ శాఖ సీనియర్ ఇంజినీర్ ఉదయ్ కుమార్, సిఎస్ఆర్ మేనేజర్ పాట జిల్లా అటవీ శాఖ అధికారి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడులు అరికట్టాలని నిరసన

ప్రజాశక్తి-అమలాపురం

దళితులపై బిజెపి దాడులను అరికట్టాలని రాజ్యాంగం కల్పించిన హక్కులను అమలు చేయాలని నిరసిస్తూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం గడియార స్తంభం సెంటర్లో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి పచ్చిమాల వసంత కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత దళితులపైన రాజ్యాంగంపైన దాడి మొదలైందని అన్నారు, బిజెపి విధానాలను ప్రజాస్వామ్య వాదులందరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు. దేశంలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాకుండా మనువాద రాజ్యాంగాన్ని అమలు చేయడానికి బిజెపి ప్రయత్నిస్తోందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కారెం వెంకటేశ్వరరావు అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తుందని



అమలాపురంలో ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

ఇందుకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శెట్టి బత్తుల తులసీరామ్, అయితా బత్తుల ఈశ్వర్, వాకపల్లి హరీష్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాము బాలయ్య, సిఐటియు నాయకులు నిమ్మకాయల వెంకటేష్, కెవిపిఎస్ ముమ్మిడివరం ఏరియా నాయకులు ఉంౖడ్రాజవరపు ప్రసాద్, అల్లవరం మండలం కెవిపిఎస్ నాయకులు మూర్తి, కె.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి - ఆలమూరు

స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం వద్ద సిబ్బంది ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా తహశీల్దార్ ఐపి.శెట్టి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందలాదిమంది ప్రజలు కార్యాలయం వద్దకు వస్తూ ఉంటారని ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు కూలింగ్ వాటర్ అందుబాటులో ఉంచినట్లు



ప్రారంభిస్తున్న తహశీల్దార్ శెట్టి

తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ జానకిరామయ్య, విఆర్ఒ సుదర్శన్, జూనియర్ అసిస్టెంట్ దుర్గాప్రసాద్, కంప్యూటర్ ఆపరేటర్ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

పలివెల లాకులు పున: ప్రారంభం

ప్రజాశక్తి-కొత్తపేట

పలివెల లాకు షట్టర్లు అమరిక, మరమ్మతుల అనంతరం మంగళవారం ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి పున ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి ఎద్దడి సమస్యపై సిఎం జగన్ దృష్టికి తీసుకువెళ్లగా సీలేరు నుండి అదనంగా జలాలు విడుదల చేయించారన్నారు. పలివెల వద్ద లాకు షట్టర్లు పాడైపోయి నీరు వథా అవుతుంది అని జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్లా దష్టికి తీసుకువెళ్లగా వెంటనే రూ.10 లక్షలు మంజూరు చేసి యుద్ధప్రాతిపదికన పనులు ప్రారంభించి రెండు షట్టర్లు కొత్తవి ఏర్పాటు చేశారని, మరో రెండు షట్టర్ల పనులు కూడా ప్రారంభించామని అవి కూడా అతి త్వరలో పూర్తి అవుతాయని అన్నారు. అలాగే రైతులకు నీరు అందని ప్రాంతాలలో ఆయిల్ ఇంజన్ల ద్వారా నీరు అందించాల్సి ఉందని చెప్పగా రూ.13 లక్షలు ఆయిల్ ఖర్చుల నిమిత్తం మంజూరు



లాకులను ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి

చేశారన్నారు. సుమారు 550 ఎకరాలకు నీరు ఆయిల్ ఇంజన్ల ద్వారా అందిస్తారని తెలియచేశారు. కార్యక్రమంలో ఎంపిపి మార్గాన గంగాధర్ రావు, జెడ్‌పిటిసి సభ్యురాలు గూడపాటి రమా దేవి, అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ ముత్యాల వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గంటి హరీష్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - అయినవిల్లి

అయినవిల్లి లంకలో అమలాపురం పార్లమెంట్ ఇన్‌ఛార్జి, పి.గన్నవరం నియోజకవర్గ కన్వీనర్ గంటి హరీష్ మాధుర్ పుట్టినరోజు వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా తెలుగు యువత సభ్యులు రక్తదానం చేశారు. కార్యక్రమం గ్రామశాఖ అధ్యక్ష కార్యదర్శులు కోడూరి రఘు, మధుర రమేష్ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు చిట్టూరి శ్రీనివాస్ పర్యవేక్షణలో జరిగింది. కార్యక్రమంలో గంటి హరీష్ మాధుర్‌చే బర్త్ డే కేక్ కట్ చేయించి, ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి మద్దాల సుబ్రహ్మ



అయినవిల్లిలంకలో ఏర్పాటుచేసిన రక్తదానశిబిరం

ణ్యేశ్వరరావు, కళ్ళేపల్లి సుబ్బరాజు, యడ్లపల్లి తుక్కియ్య, గుమ్మడి వెంకటేశ్వరరావు, పార్లమెంటు తెలుగు యువత అధ్యక్షులు చిలుకూరి సతీష్ రాజు, వర్రే శ్రీను, సయ్యపరాజు సత్తిబాబు రాజు, మద్దాల రాజా, తదితరులు పాల్గొన్నారు.

కల్యాణోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ర్యాలి జగన్మోహినీ కేశవ స్వామి కల్యాణోత్సవాల పోస్టర్‌ను మంగళవారం ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి గోపాలపురంలో తన నివాసంలో ఆవిష్కరించారు. ఇఒ కష్ణ చైతన్య మాట్లాడుతూ మార్చి 30 నుంచి ఏప్రిల్ 6 వ తేదీ వరకు వారం రోజులు పాటు స్వామివారి కల్యాణ మహోత్సవాలు జరగనున్నాయని, యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లుచేస్తామన్నారు. అలాగే జగన్మోహినీ కేశవ స్వామి ఆలయ అభివద్ధికి గుంటూరుకు చెందిన డి.సత్యనారాయణ రూ.10 లక్షలు విరాళాన్ని ఇఒకు అందజేశారు.

నూతన కమిటీకి అభినందన

ప్రజాశక్తి-మండపేట

స్థానిక ఏడిద రోడ్డులోని బస్టాండ్ ఆవరణలో జరిగిన గణేష్ ఆటో ఓనర్స్ అండ్ వర్కర్స్ హెల్పర్స్ అసోసియేషన్ ఎన్నికలు మంగళవారం జరిగాయి. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కమిటీకి ఆర్ఆర్ యూనియన్ అభినందనలు తెలిపింది. అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా బొబ్బ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ గా మోరంపూడి విజయ్ కుమార్, కార్యదర్శిగా ఖండవల్లి సురేంద్ర ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో కమిటీ జాయింట్ సెక్రెటరీ యేలేటి శ్యామ్ సుందర్ బాబు, కోశాధికారి ఇల్లా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి నాటికల పోటీలు

ప్రజాశక్తి-రావులపాలెం

రావులపాలెం సిఆర్‌సి కాటన్ కళాపరిషత్ ఆధ్వర్యంలో 23వ ఉగాది నాటకోత్సవాలలో భాగంగా బుధవారం నుంచి జాతీయ తెలుగు నాటికల పోటీలు నిర్వహిస్తున్నట్లు సి.ఆర్.సి కాటన్ కళాపరిషత్ కన్వీనర్ డాక్టర్ గొలుగూరు వెంకటరెడ్డి (విక్టరీ వెంకటరెడ్డి) మంగళవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 22, 23, 24 తేదీల్లో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాజంలో నెలకొన్న రుగ్మతలను, అసమానతలను ఎత్తిచూపుతూ ప్రజలను చైతన్యవంతం చేస్తున్న నాటికలను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ ఉగాది నాటకోత్సవాలను కుటుంబ సమేతంగా తిలకించాలన్నారు. ఈ నాటికల్లో ఉత్తమ ప్రదర్శనకు రూ.3 లక్షలు, ద్వితీయ ఉత్తమ ప్రదర్శనకు రూ.2లక్షలు, తతీయ ఉత్తమ ప్రదర్శనకు రూ.1లక్ష అందజేస్తామన్నారు. సినీ నటులు తనికెళ్ల భరణి రావులపాలెం సిఆర్‌సి కాటన్ కళాపరిషత్తుకు గౌరవ అధ్యక్షులుగా ఉండి తమను ఎంతగానో ప్రోత్సహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌సి అధ్యక్షులు తాడి నాగ మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కర్రి అశోక్ రెడ్డి, పరిషత్ డైరెక్టర్ కె. సూర్య, ఉపాధ్యక్షులు చిన్నం తేజారెడ్డి, కళాపరిషత్ నిర్వహణ పలివెల త్రిమూర్తులు, పరిషత్ పర్యవేక్షణవెలగల సతీష్, డైరెక్టర్లు దండు వెంకట సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు


ప్రజాశక్తి - అంబాజీపేట

ప్రజా ప్రతినిధులు విన్నవించే సమస్యలను సంబంధిత అధికారులు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని పరిష్కారంపై దృష్టి సారించాలని పి గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. మండల పరిషత్ లో ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన



మాట్లాడుతున్న ఎంఎల్ఎ చిట్టిబాబు

జరిగిన సర్వసభ్య సమావేశానికి ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. అనంతరం వేసవిని దష్టిలో పెట్టుకుని శివారు ప్రాంతాలైన వాకలగరువు, తొండవరం, నందంపూడి, పసుపల్లి గ్రామాలలో తాగునీరు అందించే చర్యలు తీసుకోలని తొండవరం వాకలగరువు గ్రామాల ఎంపిటిసి సభ్యులు వాకిపల్లి కాశీ విశ్వనాథం విన్నవించారు. పుల్లేటికురు పంచాయతీకి రూ.45 లక్షల విద్యుత్ బిల్లుగా అకౌంట్ నుంచి కట్ చేయడమే కాకుండా నోటీసు పంపి అదనంగా రూ.5లక్షలు ట్రాన్స్ ఫర్ చేసుకున్నారని సర్పంచ్ జల్లి బాలరాజు ఆరోపించారు. చిరుతపూడి- నరేంద్రపురం రోడ్డును ఆధునీకరించాలని, పలుమార్లు విన్నవించినా ఆర్అండ్‌బి అధికారులు పట్టించుకోకపోవడంపై వైస్ ఎంపిపి నేతల నాగరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా ఉన్నాయని సంబంధిత అధికారులువాటిపై దష్టి సారించాలని గంగలకుర్రు ఎంపిటిసి సభ్యుడ ఏడుకొండలు విన్నవించారు. ఉపాధి హామీలు అవకతవకాలపై విచారణ చేయాలని పలువురు ఎంపిటిసి సభ్యులు ఆరోపించారు. సమావేశాలకు హాజరుకాని సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని పలువురు సర్పంచులు ఎంపిటిసి సభ్యులు కోరారు.



కిట్స్ కళాశాల్లో జరిగిన వేడుకల్లో పాల్గొన్న

'కిట్స్' కళాశాల్లో ఉగాది వేడుకలు

ప్రజాశక్తి -రామచంద్రపురం

రామచంద్రపురం లోని శ్రీ రాజరత్న కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం ఉగాది వేడుకలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల కన్వీనర్ పవన్ కుమార్ మాట్లాడుతూ 2008లో కళాశాల ప్రారంభమైనప్పటి నుండి ప్రతి ఏటా కళాశాల ప్రాంగణంలో ఉగాది పండుగను నిర్వహిస్తున్నామని వివరించారు. అనంతరం కవి సమ్మేళనం, పంచాంగ శ్రవణం కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు కవులు పండితులు కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉగాది పచ్చడి స్వీకరించారు విద్యార్థులకు బహుమతి ప్రధానం జరిగింది. కార్యక్రమంలో డైరెక్టర్లు రామారావు, రవిధర్, రోజా రాణి, రూతు, సంయుక్త, రాలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. **మండపేట** స్థానిక సంగమేశ్వర కాలనీలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శోభకతు నామ సంవత్సర ఉగాది సంబరాలు ప్రధానోపాధ్యాయులు చిట్టూరి వెంకట శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో యాజమాన్య కమిటీ చైర్ పర్సన్ సత్య వేణి, వైస్ చైర్ పర్సన్ క్రాంతి, తల్లిదండ్రులు, గ్రామస్థులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పి.శేషారత్నం పాల్గొన్నారు. తెలుగు నూతన సంవత్సరం శోభకత్ నామ సంవత్సర ఉగాది సందర్భంగా మండపేటలో సందడి నెలకొంది. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఉగాది సామగ్రికోసం ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటుచేశారు.

స్వచ్ఛమైన తాగునీటితోనే ఆరోగ్య సంరక్షణ

ప్రజాశక్తి - మామిడికుదురు

స్వచ్ఛమైన తాగునీటిని వినియోగిస్తే ఆరోగ్య పరిరక్షణ చేకూరుతుందని సర్పంచ్ సమాఖ్య అధ్యక్షులు అడబాల రామ సత్యనారాయణ అన్నారు. ఆర్డబ్ల్యుఎస్, కోనసీమ సేవా మండలి అధ్వర్యంలో ప్రతి



లూటుకుర్రులో జలజీవన్ మిషన్ ర్యాలీ

ఇంటికి కుళాయి ద్వారా స్వచ్ఛమైన తాగునీటిపై లూటుకుర్రు లో అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. జల జీవన మిషన్‌లో భాగంగా 60 శాతం వాటర్ ట్యాంక్ పైప్‌లైన్ అయిందని సత్యనారాయణ తదితరులు తెలిపారు. ఈ పంచాయతీని హర్ ఘర్ జల పంచాయతీగా ఎంపిక చేశారన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యురాలు నామన వెంకటేశ్వరరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఇఇ జయశ్రీ, జిల్లా కోఆర్డినేటర్ అరుణ్ కుమార్, పి. గన్నవరం నియోజవర్గ టీం లీడర్ బి.చందు, పి.రమణ, జి.సురేంద్ర, పంచాయతీ కార్యదర్శి సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **అమలాపురం(అల్లవరం)** ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకుని గోడిలంక గ్రామ సర్పంచ్ లక్ష్మీపతి రాజు అధ్యక్షతన ప్రధానోపాధ్యాయులు కెఎస్ఆర్ మూర్తి అధ్వర్యంలో గోడిలంక జిల్లా పరిషత్ హై స్కూల్ లో మంచినీటి ప్రాముఖ్యత గురించి అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జెడ్‌పిటిసి సభ్యురాలు కొనుకు గౌతమి, ఎంపిపి యిళ్ల శేషగిరిరావు హాజరై మంచినీటి ప్రాముఖ్యత, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న 'జల జీవన్ మిషన్' కార్యక్రమాన్ని వివరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి వడ్డి గంగ, పాఠశాల అభివద్ధి కమిటీ సభ్యులు నాతి శ్రీనివాసరావు, కోనసీమ సేవ మండలి, అమలాపురం సబ్ డివిజన్ కోఆర్డినేటర్ ఎం.రమేష్, సుజ్ఞాని సోషల్ డవలపర్, వార్డ్ మెంబర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



టీకాలు వేయిస్తున్న సర్పంచ్

పశువులకు గాలికుంటు టీకాలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

వేగాయమ్మపేట గ్రామంలో మంగళవారం పశువులకు గాలి కుంటు వ్యాధి రాకుండా టీకాలు వేశామని సర్పంచ్ అంబటి తుకారాం తెలియ చేశారు. గ్రామంలో అన్ని పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం ప్రారంభించామని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా రైతులందరికీ కూడా పశువులకు టీకాలను వేయించవలసిందిగా సూచించామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పశుసంవర్ధక సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

ప్రజాశక్తి - ఆలమూరు


జిఒనెంబర్1 రద్దు కోరుతూ చలో అసెంబ్లీకి పిలుపునిచ్చిన బార్ కౌన్సిల్ సభ్యులు, భారత న్యాయవాదుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముప్పాల సుబ్బారావును అక్రమ అరెస్ట్‌కు నిరనగా మంగళవారం స్థానిక బార్ అసోసియేషన్ సభ్యులు విధులను బహిష్కరించారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు వివిఎస్ఎన్.మూర్తి, బి.మహేశ్వరరావు, వేమగిరి నరసింహమూర్తి, జొన్నపల్లి సత్యనారాయణ, టి.విజయ్ కుమార్, సూర్యనారాయణ శాస్త్రి, మాతా మహేష్, ఎం.కపావరం, ఎన్. ప్రసాద్, ఏ.గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

నిలిచిన రుణమాఫీ బకాయిలు త్వరలో విడుదల

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

వైయస్సార్ ఆసరా పథకంలో భాగంగా 18 స్వయం సహాయక సంఘాలకు సాంకేతిక కారణాలతో నిలిచిపోయిన రుణమాఫీ బకాయిలు త్వరలో జమ చేసే విధంగా ప్రభుత్వం అంగీకరించిందని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019 ఏప్రిల్ 11 వరకు ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల బకాయి రుణమాఫీ చేయడం జరిగిందని అయితే మండలంలోని 18 డ్వాక్రా గ్రూపులకు సాంకేతిక కారణాలతో రుణమాఫీ జరగలేదన్నారు .దీనిపై ప్రభుత్వంతో సంప్రదించి ఈ గ్రూపులకు మొత్తం బకాయి సొమ్ము రూ.54.61.416. సంబంధిత ఖాతాల గ్రూపులకు జమ చేసే విధంగా అంగీకారం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రుణమాఫీ కానీ 18 డ్వాక్రా గ్రూపుల సభ్యులతో సమావేశమై చర్చించారు.

కార్టూ'నిజం'



వైనాట్ 175కి అనుకూలంగా ఉంటేనే చెప్పు.. లేదంటే సార్ వీటిని అసలు నమ్మరు..!!

పాఠశాలల్లో రాగిజావ అందజేత

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలోని పాఠశాలల్లో మంగళవారం విద్యార్థులకు రాగిజావను అందజేశారు. వివరాలు ఇవి..

అమలాపురం జగనన్న గోరు ముద్ద కార్యక్రమంలో భాగంగా వారానికి మూడు రోజులు పాటు అదనంగా రాగిజావను ఉదయం పూట అందజేయనున్నట్లు మంత్రి పి. విశ్వరూప్ తెలిపారు. మంగళవారం సిఎం జగన్ క్యాంప్ కార్యా లయం నుంచి రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని వర్చువల్ విధానంలో ప్రారంభించారు. కలెక్టర్ హిమాన్ను శుక్లా మాట్లాడుతూ జిల్లాలో ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యను అభ్యసించుచున్న 105 పాఠశాలలకు చెందిన 9,062 మంది బాలబాలికలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు, హితాకారిణి సమాజం అధ్యక్షులు కాశీ బాల మునికుమారి, డిఇఒ ఎం.కమల కుమారి తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** స్కూలు పిల్లలందరికీ రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని జెడ్‌పి ఉన్నత పాఠశాల, ఎంపిపి పాఠశాల్లో ప్రారంభించామని వెంకటాయపాలెం సర్పంచ్ యాల్లమిల్లి సతీష్ కుమారి వివరించారు. శివల గ్రామంలో వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఇళ్ల సూర్య నారాయణ. సర్పంచ్ అనసురి సాయిబాబు ఆధ్వర్యంలో రాగి జావ కార్య క్రమం ప్రారంభించారు. పట్టణంలోని పిల్లా వారి స్కూల్లో రాగిజావ కార్యక్రమాన్ని ప్రారంభించారు కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గాదంశెట్టి శ్రీదేవి, ఎంపిపి అంబటి భవాని, జెడ్‌పిటిసి సభ్యుడు మేర్నిడి వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ పండు గోవిందరాజు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు** మెయిన్ పాఠశాల్లో విద్యార్థులకు రాగి జావ అందించే కార్యక్రమాన్ని జిల్లా గ్రీవెన్స్ సెల్ వైసిపి అధ్యక్షులు కటకంశెట్టి ఆదిత్య ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ గౌస్ మొహిద్దిన్, ఎంపిటిసి సభ్యులు వర్జినేని తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు. **అమలాపురం రూరల్** రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని బండారులంక జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో గ్రామ సర్పంచ్ పెనుమాల సునీత ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ పిచ్చిక శాంతి ప్రభాకర్, సొసైటీ అధ్యక్షులు దంగేటి బుల్లబులు, స్కూల్ చైర్మన్ పెదపూడి బాబురావు తదితరులు పాల్గొన్నారు. కామనగరువు జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ నక్కా అరుణకుమారి ప్రారంభించారు. **మండపేట** ఏడిద, మెర్నిపాడు, కేశవరం గ్రామం, స్థానిక ఎస్ఎస్‌వివి ఉన్నత పాఠశాల్లో ఎంపిపి ఉండమట్ల వాసు, వైస్ ఎంపిపి పసుమర్తి నాగేశ్వరరావు, సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం, కౌన్సిలర్ మొండి భవాని మురళి రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. **కపిలేశ్వరపురం** కపిలేశ్వరపురం జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో విద్యార్థులకు రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు ప్రారంభించారు. **ఆత్రేయపురం** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలో అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు రాగిజావ అందిస్తున్నట్లు ఎంపిడిఒ నాతి బుజ్జి అన్నారు. **ఉప్పలగుప్త** భీమనపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో సర్పంచ్ పెయ్యల రాజకుమార్ అధ్యక్షతన విద్యార్థులకు జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు రాగి జావను అందించారు. **ఐ.పోలవరం** కేశనకుర్రు- జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద విద్యార్థులకు ఉదయం పూట రాగి జావ విద్యా కమిటీ చైర్మన్ మాధురి లత ఆధ్వర్యంలో సర్పంచ్ బీర సత్య కుమారి పంపిణీ చేశారు. **కాట్రేనికోన** కాట్రేనికోన జెడ్‌పి హై స్కూల్ నందు స్కూల్ చైర్మన్ గిడ్ల శ్రీనివాస రావు అధ్యక్షతన రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. **అయినవిల్లి** నేదునూరు జెడ్‌పి హై స్కూల్ లో రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని జెడ్‌పిటిసి సభ్యుడు గన్నవరపు శ్రీనివాసరావు ప్రారంభించారు **కొత్తపేట** విద్యా కమిటీ చైర్మన్ శ్రీనివాస్ అధ్యక్షతనకొత్తపేట బాలికొన్నత పాఠశాల్లో రాగిజావ కార్యక్రమాన్ని చిర్ల జగ్గిరెడ్డి ప్రారంభించారు.



విద్యార్థికి రాగి జావ అందజేస్తున్న కలెక్టర్ హిమాన్ను శుక్లా



వెంకటాయపాలెంలో రాగిజావ పంపిణీ చేస్తున్న సర్పంచ్ సతీష్ కుమారి



రాగిజావ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న బండారులంక సర్పంచ్ సునీత



మామిడికుదురులో రాగిజావ పంపిణీ కార్యక్రమం

నేరాలు ఘోరాలు

మద్యం స్వాధీనం

ప్రజాశక్తి - కాజులూరు

అక్రమంగా మద్యం అమ్ముతున్న ఇంటిపై దాడి చేసి మద్యం స్వాధీనం చేసుకున్నామని తాళ్ళరేవు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సర్కిల్ ఇన్స్పెక్టర్ జె వెంకట భవాని తెలిపారు. మంగళవారం పల్లిపాలెం లో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట భవాని మాట్లాడుతూ తమకు అందిన సమాచారం మేరకు చింతపల్లి సాయిరెడ్డి యానం నుండి మద్యం తీసు కొస్తూ గ్రామంలో విక్రయిస్తున్నాడన్న సమాచారంతో అతని ఇంటిపై దాడి చేయగా సాయిరెడ్డి పరార య్యాడిని, అక్కడ ఉన్న 21 మద్య సిసాలను స్వాధీనం చేసుకున్నామని ఆమె తెలిపారు.

గొర్రిపూడి ఎత్తిపోతల పథకానికి రూ.40 లక్షల మంజూరు

ప్రజాశక్తి -కరప

గొర్రిపూడి ఎత్తిపోతల పథకానికి నిధులు రూ 40 లక్షలు జిల్లా కలెక్టర్ మంజూరు చేసినట్లు కాకినాడ రూరల్ ఎంఎల్ఎ కురసాల కన్నబాబు తెలిపారు. గొర్రెపూడిలో జరిగిన రాగిజావ పంపిణీ కార్యక్రమం అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గొర్రెపూడి ఎత్తిపోతల పథకం పరిధిలో ఉన్న గొర్రిపూడి, గురుజనాపల్లి, అడివిపూడి, జీవేమావరం, చొల్లంగి రైతులు ఎత్తి పోతల పథకం మరల వినియోగంలోకి తీసుకురావాలని కోరిక మేరకు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా పథకం వినియోగంలో తీసుకొచ్చేం దుకు నిధులు మంజూరు చేశారని తెలిపారు. కార్యక్రమంలో జడ్పిటిసి యాళ్ల సుబ్బారావు, ఎంపిపి పెంకే శ్రీలక్ష్మీ సత్తిబాబు, సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కొలంబో క్రికెట్ మ్యాచ్‌కు వెంకటేష్ ఎంపిక

ప్రజాశక్తి - కాకినాడ క్రైమ్

కొలంబోలో మార్చి 31వ తేదీ నుండి ఏప్రిల్ 5 వరకు జరగబోయే సౌత్ ఇండియా లాయర్స్ క్రికెట్ టీములో సభ్యుడిగా నక్క వెంకటేష్ ఎంపికపై కాకినాడ న్యాయవాదులు ఆయనకు అభినందనలు తెలిపారు. వెంకటేష్ 2022 అక్టోబర్లో విజయవాడలో జరిగిన సౌత్ ఇండియన్ క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ టీం రన్నర్‌గా నిలిచింది. ఈ టీంలో వెంకటేష్ 100 పరుగులు చేసి అత్యంత ప్రతిభ కనబరచడంతో సౌత్ ఆసియా లాయర్స్ క్రికెట్ టోర్నమెంట్‌కు ఎంపిక చేశారు. కొలంబోలో జరగబోయే క్రికెట్ మ్యాచ్‌లో కూడా పాల్గొని కాకినాడ బార్ అసోసి యేషన్‌కు మంచి పేరు తేవాలని పలు న్యాయవాదులు ఆకాంక్షించారు.



నేలవాలిన అరటితోటలను పరిశీలిస్తున్న జనసేన నాయకులు

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఏలేశ్వరం నియోజకవర్గంలోని ఏలేశ్వరం ప్రత్తిపాడు మండలాల్లో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకో వాలని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన అధ్యక్షుడు కందుల దుర్గేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన లింగంపర్తి, లంపకలోవ, పి రాయవరం, రాచ పల్లి గ్రామాలలో అకాల వర్షాలకు దెబ్బతిన్న అరటి మామిడి, జీడిమామిడి పంటలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెండు మండలా ల్లోనూ సుమారు 1000 ఎకరాల్లో అరటి జీడి మామిడి మామిడి పంట నష్టపోయిన ఇప్పటివరకు అధికా రులు పంట నష్టం అంచినా వేయలేదన్నారు. ఆయన వెంట జనసేన ప్రత్తిపాడు పెద్దాపురం కాకినాడ పిఠాపురం ఇన్చార్జులు వరుపుల తమ్మయ్య బాబు, తుమ్మల బాబు, ముత్తా శశిధర్, జ్యోతుల శ్రీను, ఉన్నారు.



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి గీత, ఎంఎల్ఎ ద్వారంపూడి

1000 మందికి అన్నదానం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

మంగళవారం స్థానిక మంత్రిప్రగడ వారి వీధిలో బంగారు చిన శోభనాద్రి సత్రంలో బంగారు శోభనాద్రి జయంతి సందర్భంగా దేవదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ ఇఒ అడబాల శ్రీనివాస్ సారధ్యంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో కాకినాడ ఎంపి వంగ గీత, కాకినాడ సిటీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి సుమారు 1000 మందికి అన్నదానం, 400 మందికి వస్త్ర దానం చేశారు. కుడా చైర్పర్సన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, ఎంఎల్‌సి కర్రీ పద్మశ్రీ, మాజీ మేయర్ సుంకర శివప్రసాన్నసాగర్, పాల్గొన్నారు.



పోషకాహారంపై వివరిస్తున్న సిడిపిఒ ఉష

పోషన్- పక్వాడపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక కొండయ్యపేటలోని అంగన్‌వాడి కేంద్రంలో నూతనంగా ప్రవేశపెట్టిన పోషన్ పక్వాడ పోషక విలువల ఆహారంపై మంగళవారం ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఒ ఉష అధ్యక్షతన అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులు ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాలు, పోషకాహారం గర్భిణులు, బాలింతలు, మ హిళలు, బాలల ఆరోగ్య పరిరక్షణకు ఏ విధంగా అవసరమో వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్వైజర్ చంద్రకళ, కార్యకర్తలు పద్మలిల్లీ, వెంకటలక్ష్మి, చంటి, స్నేహితులత, జయ,నాగమణి, హెల్పర్స్ లక్ష్మి,దేవి తదితరులు పాల్గొన్నారు.



కబడ్డీ పోటీల్లో విజేతకు ట్రోఫీ అందజేస్తున్న నిర్వాహకులు



వాకతిప్ప జట్టును అభినందిస్తున్న యు.కొత్తపల్లి మండల నాయకులు

కబడ్డీ పోటీ విజేత చంద్రమాంపల్లి - దివిలి జట్టు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం దివిలి- చంద్రమాంపల్లి జడ్‌పి హై స్కూల్లో మూడు రోజులపాటు నిర్వహించిన ఎస్ఎం జిలాని స్మారక జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో సామర్లకోట, చంద్రమాంపల్లి-దివిలి జట్లు మధ్య జరిగిన ఫైనల్స్ పోటీలో చంద్రమాంపల్లి-దివిలి జటుట ప్రథమస్థానంలో సాధించింది. సామర్లకోట జట్టు ద్వితీయస్థానంలో నిలువగా, తిరుపతి టీము తృతీయ, వాకతిప్ప టీము నాలుగవ స్థానాలు సాధించాయి. అలాగే ఉత్తమ రైడర్‌గా ప్రవీణ్ (సామర్ల కోట), ఉత్తమ డిపెండెర్‌గా ఆంజనేయులు (దివిలి- చంద్రమాంపల్లి), ఉత్తమ ఆల్‌రౌండర్‌గా హరీష్ (దివిలి- చంద్రమాంపల్లి) లు ఎంపికయ్యారు. అనం తరం ఎస్ఎమ్ జిలాని శిష్య బృందం సభ్యుడు కొత్తిం వెంకట శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన బహుమతి ప్రదానోత్సవ సభలో ముఖ్య అతిథులుగా ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప,రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు, కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ బేతినీడి శ్రీనివాస రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు,ఎంపీపీ పెంకే సత్యవతి,వైస్ చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్,నరాల శెట్టి బాబ్జీరావు విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మొయిళ్ళ కృష్ణమూర్తి, తుమ్మల నాని, కొమ్మిరెడ్డి బుజ్జి, రేలంగి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు అభినందనలు

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులకు మంగళవారం వైస్ ఎంపీపీ మాదిరెడ్డి దొరబాబు అభినందనలు తెలిపారు. వాకతిప్ప చైతన్య కబడ్డీ క్లబ్ ఈనెల 17వ తేదీ నుండి 20వ తేదీ వరకు రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్ఎం జిలాని స్మారక కబాడీ పోటీలు జడ్‌పి ఉన్నత పాఠశాల ఆవరణలో చంద్రమాంపల్లి - దివిలిలో జరిగిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీలలో వాకతిప్ప చైతన్య కబడ్డీ క్లబ్ ప్రతిభ కనబరిచి తతీయ స్థానంతో పాటు రూ.8 వేల నగదు బహుమతిని సొంతం చేసుకుంది కబడ్డీ జట్టు క్రీడాకారులను రావు చిన్నరావు గారు గ్రామ సర్పంచ్ పాలాని దొరబాబు, కుతుకుడిమిల్లి సర్పంచ్ కర్రి చిన్నారావు, ఎంపీటీసీ రాజకుమార్, రావు అక్షయ, ఆనాల సుదర్శన్ కాకినాడ జిల్లా వ్యాయామ ఉపా ధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి కబడ్డీ కోచ్ కనపర్తి నూకరాజు అధ్యక్షుడు వి.రవిరాజు మొదలుకు గ్రామ పెద్దలు అభినందనలు తెలియజేశారు.

మైనారిటీల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - పిఠాపురం

క్రిస్టియన్ మైనారిటీల సమస్యల పరిష్కారానికి కషి చేస్తానని వైసిపి క్రిస్టియన్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు జాషువా గిరి అన్నారు. మంగళవారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఎంల్ఎ పెండెం దొరబాబును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్టియన్ మైనార్టీ సెల్‌కు జిల్లా అధ్యక్షులుగా నియమించిన సందర్భంగా జిల్లాలో ఉన్న అన్ని నియోజకవర్గ ఎంఎల్ఎలను కలిసి కృతజ్ఞతలు తెలిపి సమస్యలపై చర్చిస్తున్నానన్నారు. సమస్యల పరిష్కారానికై ఎంఎల్ఎ సానుకూలంగా స్పందించార న్నారు. కార్యక్రమంలో కాకినాడ జిల్లా పాస్టర్ ఫెలోషిప్ జిల్లా ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ డి విక్టర్ సామ్యూల్ , కాకినాడ సిటీ రీజనల్ చైర్మన్ పి ఇస్సాకు, గోడారిగుంట పాస్టర్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ ఏసుబాబు పాల్గొన్నారు.

మండపాక దొరబాబుకు పరామర్శ

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న చంద్రంపాలెం గ్రామ మాజీ ఉప సర్పంచ్ మండపాక లోవరాజు (దొరబాబు)ను మంగళవారం ఎపిస్టేట్ హౌసింగు కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, వైస్ ఎంపిపి పేర్నిడి వెంకటరాయుడు, మండల వైసీపీ అధ్యక్షులు తాటికొండ అచ్చిరాజు (బాబ్జీ), పార్టీ నాయకులు తదితరులున్నారు.

అరాచకానికి నిలయంగా అసెంబ్లీ

ప్రజాశక్తి - కాకినాడరూరల్

ఎంఎల్‌సి ఎన్నికల్లో ఓటమితో వైసిపికి పిచ్చి పరాకాష్టకు చేరిందని, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ అరాచకానికి నిలయంగా మారిందని కాకినాడ రూరల్ మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి సోమవారం ఓ ప్రకటనలో విమర్శించారు. 'అసెంబ్లీ చరిత్రలో శాసన సభలో ఎంఎల్ఎలపై దాడి ఘటన ఎప్పుడూ జరగలేదన్నారు. టీడీపీ దళిత ఎంఎల్ఎ డోలా వీరాంజ నేయ స్వామిపై వైసిపి ఎంఎల్ఎలు టీజేఆర్ సుధాకర్ బాబు, ఎలీజాలు, గోరంట్ల బుచ్చయ్య చౌదరిలపై దాడి చేయడం దుర్మార్గమన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీని ఘోరంగా ఓడిస్తార న్నారు. ఎంఎల్ఎలపై దాడి చేసిన అంశాన్ని ప్రజల్లోకి తీసుకువెళతామని, వైసిపిదుర్మార్గాలపై ప్రజలకు వివరిస్తామని మాజీ ఎంఎల్ఎ అనంతలక్ష్మి తెలిపారు.

4 వరకు పోషణ్ పక్వాడా

ప్రజాశక్తి - తాళ్లరేవు

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోషణ్ పక్వాడ పథకంలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుంచి ఏప్రిల్ మూడో తేదీ వరకు అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషక్ పక్వాడా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సిడిపిఒ మాధవి తెలిపారు ఈ సందర్భంగా గాడి మొగలో మూడు అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషన్ పక్వాడపై ర్యాలీ నిర్వహించారు.ర్యాలీలో విద్యార్థులు, గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



కలెక్టర్ హిమాన్షుశుక్లాతో హర్షిత, తల్లిదండ్రులు

శస్త్రచికిత్సకు సహకరించిన కలెక్టర్‌కు కృతజ్ఞతలు

ప్రజాశక్తి అమలాపురం

చిన్నారి గుండె శస్త్ర చికిత్సకి సహకరించిన మంత్రి పినిపే విశ్వరూప్‌కు, కలెక్టర్ హిమాన్షు శుక్లాకు చిన్నారి తల్లిదండ్రులు కృతజ్ఞతలకు తెలిపారు. వివరాలు ఇవి.. అయినవిల్లి మండలం తొత్తరమూడి గ్రామానికి చెందిన నేదునూరి ధనరాజు, దుర్గావాణి దంపతుల కుమార్తె నేదునూరి దివ్య హర్షిత కు గుండెలో రంధ్రం ఏర్పడింది. దీని శస్త్ర చికిత్స నిమిత్తం రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పినిపే విశ్వరూప్‌ని వారు ఆశ్రయించారని కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. ఈ మేరకు మంత్రి ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ కి రిఫర్ చేశారని అన్నారు. చిన్నారి రూ.3 మూడు లక్షల ఖరీదైన శస్త్ర చికిత్సను ఆరోగ్యశ్రీ పథకం ద్వారా తిరుపతిలోని పద్మావతి హదయాలయ ఆసుపత్రిలో నిర్వహించారని తెలిపారు మంగళవారం దివ్య హర్షిత, తల్లిదండ్రులతో కలెక్టరేట్‌కు వచ్చి జిల్లా కలెక్టర్ కి కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ టి.రాధాకృష్ణ మేనేజర్ నవీన్, టీం లీడర్ సత్యనారాయణ, డిసిహెచ్ఎస్.పద్మశ్రీ రాణి తదితరులు పాల్గొన్నారు.

126 మందికి కంటి పరీక్షలు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం



కపిలేశ్వరపురంలో వైద్య సేవలు అందిస్తున్న దృశ్యం

అంగర పిహెచ్‌సి పరిధిలోని కపిలేశ్వరపురం బిసి ఏరియా రామాలయం వద్ద మంగళవారం నిర్వహించిన ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య శిబిరంలో 126 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. డాక్టర్ పిఎన్ఎస్‌డి.రత్నకుమారి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది పలు వ్యాధులకు సంబంధించి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఆమె మాట్లాడుతూ ప్రతీ నెల 3వ శనివారం ఎఫ్‌పిసి బందం గర్భిణులను, పిల్లలను, వద్దులను పరీక్షించి అవసరమైన వారికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేయనున్నట్లు తెలిపారు. గ్రామ సర్పంచ్ సాకా శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ బి.రామారావు, ఉప సర్పంచ్ బొక్క రాంబాబు, సూపర్‌వైజర్లు పి.సురేష్, టి.మేరీమణి, ఎంఎల్‌హెచ్‌పి పి.దివ్యశ్రీ , హెల్త్ అసిస్టెంట్లు టి.రామకష్ణారావు, వి.వెంకటేశ్వర్లు, ఎఎన్ఎంలు , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కంటి వైద్య పరీక్షలు

ఆత్రేయపురం మండలంలోని ర్యాలీ గ్రామం స్థానిక రామాలయం సబ్ సెంటర్లో కంటి వెలుగు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు ఉప్పల గుప్తం మండలం భీమన్నపల్లి పిహెచ్‌సికి చెందిన కంటి వైద్య నిపుణులు శ్రీలక్ష్మి సుమారు 200 మందికి పరీక్ష నిర్వహించారు. అవసరమగు వారికి కళ్లద్దాలు పంపిణీ చేస్తామని చెప్పారు అలాగే చస్ర చికిత్స అవసరమైన వారికి రాజమహేంద్రవరం, అమలాపురం ఆస్పత్రులకు రిఫర్ చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.



పవర్ టిలర్లు పంపిణీచేస్తున్న మంత్రి వేణు

సాగు సమస్యలు అధిగమించేందుకు యంత్ర పరికరాలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

సాగు సమస్యలు అధిగమించే విధంగా యంత్ర పరికరాలు అందించామని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. మంగళవారం కె.గంగవరం మండల పరిషత్ కార్యాలయం వద్ద రైతు గ్రూపులకు వ్యవసాయ శాఖ సహకారంతో వైయస్ఆర్ యంత్ర సేవా కేంద్రం ద్వారా పవర్ టెల్లర్ పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రూ. 15 లక్షల విలువైన టిల్లర్ రూ.7,50,000 గ్రూప్ సభ్యులు చెల్లించవలసి ఉంటుందని, రూ.7,50,000 డిసిసిబి బ్యాంకు మంజూరు చేస్తుంది అన్నారు. వీటిలో ప్రభుత్వ రాయితీ కూడా ఉంటుందని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పంపన నాగమణి, మార్కెట్ కమిటీ వ్యవసాయ సలహా సంఘం చైర్మన్ ఇళ్ల సూర్యనారాయణ, వైసిపి నాయకులు పెట్టా శ్రీనివాసరావు, పంపన సుబ్బారావు, బత్తుల అప్పారావు ఎంపిడిఒ శ్రీనివాసరావు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న శ్రీనివాసులు

సాంకేతికతపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి - అంబాజీపేట

అంబాజీపేట ఉద్యాన పరిశోధనా స్థానం అధిపతి డాక్టర్ బి.శ్రీనివాసులు అధ్యక్షతన మంగళవారం గంగలకుర్రు అగ్రహారంలో ఉద్యాన ప్రదర్శన, రైతు అవగాహన సదస్సును నిర్వహించారు. పార్వతీపురం మన్యం జిల్లా, ఉద్యాన కళాశాల విద్యార్థులు నాలుగు నెలలుగా రైతులతో మమేకమై తెలుసుకున్న విషయాలు వెల్లడించారు ఉద్యాన ప్రదర్శన ద్వారా ఆధునిక సాంకేతిక ను నమూనాలు తయారు చేసి రైతులకు వివరించారు. కార్యక్రమంలో రైతులు దొంగ నాగేశ్వరరావు, ఎన్‌వివి.పల్లం రాజు, యు.భాస్కరరావు, బాలాజీ వెంకట రామప్రసాద్, చల్లా వెంకట రాధాకృష్ణ, మన్మధ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - మండపేట

స్థానిక సత్య శ్రీ రోడ్డులోని లయన్స్ క్లబ్‌లో మండపేట ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నికలు సీనియర్ నాయకులు రెడ్డి ఉమేష్, విబిసి రాజు ఆధ్వర్యంలో మంగళవారం జరిగాయి. నూతన కమిటీ అధ్యక్షులుగా పి. విజయకుమార్, ఉపాధ్యక్షులుగా నల్లా వెంకటరావు, కార్యదర్శిగా వరప్రసాద్, కోశాధికారిగా సుబ్బరాజులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరికి పలువురు అభినందనలు తెలిపారు.

నూకాంబికా అమ్మవారి జాతరకు ఏర్పాట్లు

ప్రజాశక్తి - ఆలమూరు

చింతలూరు నూకాంబిక అమ్మవారి జాతర, తీర్థ మహోత్సవాలకు వచ్చే యాత్రికుల కోసం కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టామ రావులపాలెం సిఐ ఎన్.రజనీ కుమార్, స్థానిక ఎస్ఐ ఎస్.శివ ప్రసాద్ లు అన్నారు. యాత్రికుల ఆరోగ్య రక్షణకు నిరంతరం వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అందుబాటులో ఉండేలా అన్ని చర్యలు తీసుకున్నామని ఇన్‌ఛార్జి డిఎంహెచ్ఒ డాక్టర్ ఎం.సుమలత, పిహెచ్‌సి డాక్టర్ పి.భవాని శంకర్ అన్నారు. మంగళవారం పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన తాత్కాలిక పోలీస్ పికెట్ ను, ఆరోగ్య కేంద్రాన్ని వారంతా పరిశీలించారు. కార్యక్రమంలో ఎఎస్ఐ వెంకటేశ్వరరావు, హెల్త్ సూపర్ వైజర్లు రమణారావు, వెంకటేశ్వర్లు, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట రూరల్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో నవర, చంద్రంపాలెం గ్రామాల్లో అంగన్వాడీ సహాయక పోస్టులకు ఆసక్తి గల వారు ఈ నెల 31వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాని రూరల్ ప్రాజెక్టు సీడీపిఒ జివి రమణమ్మ చెప్పారు. ఈ మేరకు మంగళవారం వివరాలను వెల్లడించారు. నవర సహాయకురాలు పోస్టు బి.సి (ఇ), చంద్రంపాలెం పోస్టు జనరల్ ఒసి (ఎక్స్)కు కేటాయిం చారని, ఆసక్తి అర్హతలున్న వారు ఈ నెల 31వ తేదీన సాయంత్రం 5 గంటలలోగా సామర్లకోట ఐసిడిఎస్ రూరల్ కార్యాలయంలో అందించాలన్నారు. పూర్తి వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. **కరప మండలంలో** వివిధ గ్రామాల్లో అంగనవాడీ వర్కర్లు ,ఆయాలు పోస్టులకు ఐసిడిఎస్ కార్యాలయంలో ఈనెల 31వ తేదీ సాయంత్రం ఐదు గంటలు లోపు దరఖాస్తులు అందజేయాలని తాళ్లరేవు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని వీ మాధవి తెలిపారు. మండలంలో అంగన్‌వాడీ కార్యకర్తకు పెద్దకొత్తూరు-ఒసి(హెచ్‌హెచ్), అంగన్‌వాడీ సహాయ కులకు కరప- 7వ కేంద్రంలో (బీసీఏ), 8వ కేంద్రంలో (బీసీ-సీ), కూరాడ గ్రామంలో-1వ కేంద్రంలో (బీసీ ఇ), పెద్దాపుర ప్పాడు -1వ కేంద్రంలో ఉన్న అంగన్‌వాడీ సహాయకురాలు ఖాళీలు ఉన్నాయన్నారు. అభ్యర్థులు స్థానిక మహిళ వివాహిత అభ్యర్థులు మాత్రమే అర్హుల న్నారు. మరిన్ని వివరాల కోసం ఆయా గ్రామ పరిధిలో గ్రామ కార్యదర్శిని సంప్రదించాలన్నారు.



ఆర్థిక సహాయం అందిస్తున్న హరీష్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు

వైద్య చికిత్సకు రూ.50 వేల సాయం

ప్రజాశక్తి - కాకినాడరూరల్

బ్రెయిన్ లో వాటర్ చేరడం ద్వారా అనారోగ్యానికి గురైన యువతికి హరీష్ చారిటబుల్ ట్రస్ట్ రూ.50,000 ఆర్థిక సహాయం అందజేసింది. ఈ సందర్భంగా ఆ సంస్థ అధ్యక్షుడు హరీష్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతానికి చెందిన మారేడు మిల్లు గ్రామవాసి అయిన ఎం.తేజస్వందన బ్రెయిన్‌లో వాటర్ పట్టడంతో తీవ్ర అనారోగ్యానికి గురైంది. నిరుపేద కుటుంబంతో తల్లిదండ్రులు ఆమెకు వైద్యం చేయించలేని పరిస్థితిలో ఈ సహాయం అందించినట్టు తెలిపారు. కాకినాడ పిఆర్ కాలేజీలో డిగ్రీ చదువుతున్న విద్యార్థిని తేజస్వందనకు స్నేహితులు, అధ్యాపకులు తమ వంతు సాయం చేయాలని హరీష్ చారిటబుల్ ట్రస్ట్ సంప్రదించగా రూ.50 వేలు ఆర్థిక సహాయాన్ని అందించగా ఆస్పత్రిలో అయ్యే మందులు ఖర్చు హరీష్ చారిటబుల్ ట్రస్ట్ భరిస్తుందని భరోసా కల్పించి, 50వేల నగదును బాధితురాలు తల్లిదండ్రులకు అందజేశారు.

ఇంటర్ పరీక్షలకు నలుగురు గైర్హాజర్

ప్రజాశక్తి -రౌతులపూడి

మండలంలోని ఎ.మల్లవరం గురుకుల కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్ పరీక్షలకు మంగళవారం నలుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారని పరీక్ష నిర్వహణ అధికారులు లక్ష్మణరావు. సత్యనారాయణ తెలిపారు 251 మంది విద్యార్థులు పరీక్షలు హాజరయ్యారని వెల్లడించారు

యానాం వార్తలు

ఇష్టానుసారంగా ప్రభుత్వ అధికారుల తీరు

- ప్రొటోకాల్ సమస్యపై ఎంఎల్ఎ అశోక్ అసెంబ్లీలో చర్చ

ప్రజాశక్తి - యానాం



అసెంబ్లీ లో మాట్లాడుతున్న ఎంఎల్ఎ అశోక్

యానాం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ అసెంబ్లీలో మరో సారి ప్రోటోకాల్ సమస్యపై ప్రశ్న లేవనెత్తారు. యానాంలో కొంత మంది అధికారులు కావాలనే ప్రభుత్వ ఉత్తర్వులు పరిగణలోకి తీసుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నా రన్నారు. ఇలాంటి దోరణి వల్ల యానాంలో లా అండ్ ఆర్డర్ సమస్య తరచూ వస్తుందని దీనిపై స్పీకర్ తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఇదే సమస్య పుదుచ్చేరిలో కూడా ఉందా అని ప్రశ్నించారు. దీనిపై ఎమ్మెల్యేలు నాజీం, భాస్కర్, నాగ త్యాగరాజన్, శివ శంకర్, కళ్యాణ సుందరం ,నామినేటెడ్ ఎంఎల్ఎ అశోక్‌కు మద్దతు తెలిపారు. అనంతరం ఆయుష్మాన్ భారత్ స్కీమ్ ను అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. డయాలసిస్ ట్రీట్మెంట్ కోసం ప్రత్యేక యూనిట్ ఏర్పాటు చేయాలని అన్నారు. ల్యాండ్ కన్వర్షన్ కొరకు టౌన్ ప్లానింగ్ డిపార్ట్మెంట్ నందు మాస్టర్ ప్లాన్ ని త్వరగా పూర్తి చేయాలన్నారు. ఎస్‌సి ఎస్‌టిలకు ఎడి వెల్ఫేర్ శాఖ ద్వారా పెన్షన్లు అమలు చేయాలని కోరారు. ప్రస్తుత మున్సిపల్ కమిషనర్ హెచ్ఆర్ స్క్వేర్ సంస్థ చేస్తున్న పారిశుధ్య పనులకు అనేక రకాల ఆంక్షలు పెడుతూ అడ్డుపెడుతున్నారన్నారు. తన ధోరణి మార్చుకోకపోతే ప్రజలు తిరగబడతారన్నారు. ఒక పిసిఎస్ క్యాడర్ గల అధికారిని మున్సిపాలిటీలో నియమించాలని స్పీకర్‌ను ఈ సందర్భంగా ఎంఎల్ఎ అశోక్ కోరానన్నారు.

ఘనంగా వరల్డ్ డౌన్ సింద్రోమ్ వేడుకలు

స్థానిక బీచ్ రోడ్లో గల ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాలలో మంగళవారం వరల్డ్ డౌన్ సింద్రోమ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు సుశీల, లావణ్య, మహేశ్వరి, వీరవేణీలు మాట్లాడుతూ పిల్లల్లో మానసిక వికాస లోపాలను కలుగజేసే అంశాలలో అతి ముఖ్యమైనది డౌన్ సింద్రోమ్ అని, ఇది జన్యుపరమైన కారణాలతో వస్తుందని వివరించారు. ఇలాంటి పిల్లలకు ముఖ రూపం ఒకేలా ఉండటం, చెవులు, ముక్కు పెద్దదిగా ఉండటం, అరచేతుల్లో ఒకే రేఖ కలిగి ఉండటం వంటివి వీరి సహజ లక్షణాలని తెలిపారు. అనంతరం పిల్లలచేత కేక్ కట్ చేయించారు. కార్యక్రమంలో చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ కె శ్రీనివాస్ వారి సిబ్బంది పాల్గొన్నారు.

నారాయణలో ఉగాది వేడుకలు



సాంప్రదాయ దుస్తుల్లో నారాయణ స్కూల్ విద్యార్థులు

ఉగాది పండుగను పురస్కరించు కుని నారాయణ స్కూల్‌లో ఉగాది వేడుకలు ప్రిన్సిపల్ రాజేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. రాజేష్‌బాబు తెలుగు సంవత్సరాది ఉగాది విశిష్టతను విద్యార్థినీ విద్యా ర్థులకు వివరించారు. కార్యక్ర మంలో ఏజిఎం శ్రీనివాసరెడ్డి, ఆర్ఐ సత్యనారాయణ, ఎఒ లక్ష్మణ్ కుమార్, జోనల్ కోఆర్డినేటర్ సుంకర మూర్తి, ఉపాధ్యా యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

1న యువ సంవాద్ ఇండియా 2024

కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో ఆజాదీకా అమత్ మహోత్సవంలో భాగంగా క్రీడల మంత్రిత్వ శాఖ,స్వయం ప్రతిపత్త సంస్థ నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ ఆధ్వర్యంలో యువ సంవాద్ ఇండియా 2024 కార్యక్రమాన్ని ఏప్రిల్ 1 నుండి మే 31 వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా యువ సమన్వయ అధికారి తిర్రి గోపి ప్రకటనలో పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్ (సిబిఒ) ద్వారా యువ సంవాద్ ఇండియా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగలవారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలకు జిల్లా యువ సమన్వయ అధికారి నెంబరు 9700515436 లేదా నెహ్రూ యువ కేంద్ర యానాం కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

విజెఎస్ ఆధ్వర్యాన నీటి దినోత్సవం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం



కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు తదితరులు

దివాన్‌చెరువులోని విజెఎస్ ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ నీటి దినోత్స వం సందర్భంగా నీటి వినియోగం, పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. గ్రామంలోని ఎంపిపి పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.నరేంద్ర మాటా డుతూ సమస్త జీవకోటికి నీరు ప్రాణధారమని, జలం లేనిదే జీవం లేదని వివరించరాఉ. కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్‌వివి.జగన్మో హన్ రెడ్డి మాట్లాడుతూ నీటిని విచ్చలవిడిగా వథా చేస్తూ అజాగ్రత్తగా వ్యవహరిస్తే ముప్పు తప్పదన్నారు. ఎంపిపి పాఠశాల హెచ్‌ఎం సిహెచ్.బి.సునీత మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని, నీటిని జాగ్రత్తగా వాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ పిఒ పివి.కిషోర్ పాల్గొన్నారు.



పవర్ టిలర్లు పంపిణీచేస్తున్న మంత్రి వేణు

చక్రపాణి ఎంపికపై అభినందనలు

ప్రజాశక్తి-మండపేట

దేశ రక్షణ విభానికి సేవలు అందించే మిధాని సంస్థ తరపున అడ్మినిస్ట్రేటివ్ విభాగం, ఆడిట్ కమిటీ చైర్మన్ గా చక్రపాణి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు9 అభినందిచారు. మంగళవారం స్థానిక మండపేట పబ్లిక్ స్కూల్ ఆవరణలో విబిసి సంస్థ చైర్మన్ వల్లూరి చక్రపాణిని ఎంపిఎస్ స్కూల్ కరస్పాండెంట్ వల్లూరి చిన్నారావు, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 14 మందికి ఎంపిక కాగా వీరిలో చక్రపాణి ఒకరు కావడం విశేషమన్నారు